మన
చౌరాస్తా
తెలుగు దినపత్రిక
epaper.manachourasta.com

శ్రీలీల ట్రాక్ కోసం
# వస్తున్నరు
- ఉస్తాద్ భగస్ సింగ్‌పై హరీష్ శంకర్



4 లో

సంపుటి : 01 | సంచిక : 116 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 25 మార్చి 2026 | పేజీలు : 5




# గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ నిరసన

- కొరతపై ప్రజలకు నిజాలు చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయల్దేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్‌పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మబలుకుతోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆరఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రం ఆధీనంలో పెట్రోలియం శాఖ ఉందని.. తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం అంటోందని కేటీఆర్ అన్నారు. ఫ్యూచర్‌లో గ్యాస్ సిలిండర్ల సైజ్ తగ్గిస్తారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైనట్లుగా సామాన్యుల పరిస్థితి ఉందని అన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు
# పక్కాగా ఉండాలి

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రబీ సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ సజావుగా సాగాలని జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెట్, రవాణా, గ్రామీణాభివృద్ధి, కో ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో మంగళవారం అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ తో కలిసి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.

- మన చౌరాస్తా, జనగామ

3 లో





# కలెక్టర్ తీరు మార్చుకోవాలి

## సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం గోడమూలన ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఏర్పాటు చేసుకున్న డబ్బా యజమానులు డ్వాక్రా గ్రూపు మహిళలు పాలమాకుల చిన్న మంజుల, పోత్కనూరి విజయలక్ష్మిపై కలెక్టర్ వేధింపులు ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన సీపీఎం జనగామ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షత వహించగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మహిళా సాధికారత లక్ష్యంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముందుకు సాగుతుంటే.. జనగామ కలెక్టర్ దానిని అడ్డుకునే విధంగా సాగుతున్నారని విమర్శించారు. జనగామ కలెక్టరేట్ కార్యాలయం గోడ మూలకు ఇద్దరు పేద మహిళలకు డీఆర్డీఏ లోన్ ఇచ్చి ఆరు నెలల కింద అప్పటి కలెక్టర్ స్టాళ్లు ఏర్పాటు చేస్తే.. కొత్తగా వచ్చిన సందీప్ కుమార్ ఝా వాటి తొలగించడమే ఏకైక లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వేసవికాలం ముంచుకొస్తా ఉన్నది చెరువుకుంటలలో నీరు అడుగంటుతున్నాయి.. వ్యవసాయ రంగంలో అనేక సమస్యలు ఉన్నాయి.. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో కూలీలకు సరైన వేతనం రావడం లేదు.. వీటిపై దృష్టి పెట్టాలని సూచించారు. జనగామ జిల్లా అంటేనే చైతన్యంతో నిండుకుని ఉండదని ఇక్కడ నియంత స్వభావం ఆధిపత్య భావజాలంతో వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేటువంటి పరిస్థితి ఉండదని కలెక్టర్ పద్ధతిపై తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్, పోత్కనూరి ఉపేందర్, బోడా నరేందర్, ఎండి షబానా, బెల్లంకొండ వెంకటేష్, చిట్యాల సోమన్న, గంగాపురం మహేందర్, మునిగల రమేష్ పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి హైదరాబాదులో సమావేశం అయ్యారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి ముఖ్యమంత్రితో చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## బాణాపురంలో 27న శ్రీరామ నవమి వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీరామ నవమి సందర్భంగా బాణాపురంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు హిందూ సమ్మేళన సమితి జిల్లా ఇంచార్జ్ దొంతుల శేఖర్, బాణాపురం ఇంచార్జ్ కాసర్ల రవి కుమార్, గౌరవ అధ్యక్షులు మంగ సిద్ధిరాములు, సంఘ్ విభాగ్ యాదగిరి రెడ్డి, గౌతమ్ మోడల్ స్కూల్ డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జీవిలికాపల్లి కార్తీక్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా సిద్ధిరాములు, ఉపా ఉప అధ్యక్షులుగా నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కాసుల రాజు, ప్రతాప్ గజ్వేలీ, ధోర్నాల కుమార్, బిర్రు సిద్ధులు, సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా గోరంట్ల సురేష్, కోశాధికారిగా మాగంటి కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా సముద్రలా హనుమంతరావు, నెల్లుట్ల జగదీశ్ రావు, కొర్నేపాక కుమార్, గూడ శ్రవణ్ కుమార్, పోల్లోజు బాలా నరసింహచారి, కార్యవర్గ సభ్యులు అంగిడి ఎల్లయ్య, దూసరి సంపత్, దేవనూరి మహేష్, నీడిగొండ మహేందర్, మహేశ్వరం శోభన్, వంగ మహేష్, నాయిని సంతోష్, గోరంట్ల నాగరాజు, స్వర్గం సాయి, ధరావత్ మహేందర్ నాయక్, మహిళ ప్రముఖులుగా కాసుల నీలిమ, పాల బిందెల అనూష, తాటి వసంత, కాసర్ల రేణుక, పొల్లోజు అర్చన, ఇంజ అపర్ణ, గణపురం ఉమారాణి, గజ్వేల్లి శశిరేఖ, పాల బిందెల అనుషను ఎన్నుకున్నారు.



## జాతీయ స్థాయి నెట్బాల్ పోటీలకు సాన్ మారియా విద్యార్థులు

**జనగామ, మన చౌరాస్తా :** జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు పట్టణంలోని సాన్ మారియా పాఠశాల విద్యార్థులు గోలి ప్రసన్న, గిరిమల్ల సమృద్ధి, వల్లల రిత్విక ఎంపిక అయ్యారు. ఈ నెల 27 నుంచి 29 వరకు ఉత్తర ప్రదేశ్‌లో జరగబోయే 38వ జూనియర్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్‌లో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కోచ్ రవి, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు రామ స్వామి, వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జగన్ మోహన్ రెడ్డి, మేరీ నీరజ, ప్రిన్సిపాల్ రాధా కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శిబు చక్రవర్తి, మేనేజర్ మధు, చీఫ్ కో ఆర్డినేటర్ శిల్ప, కోఆర్డినేటర్ రోషన్‌తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.




## విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** కుందారం గ్రామ వాస్తవ్యులు ఎన్నారై గంగసాని రాజేశ్వర్ రెడ్డి సౌజన్యంతో నడుస్తున్న చైతన్య సారథి స్వచ్ఛంద సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 40 గ్రామీణ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నది. అందులో భాగంగా మన కుందారం ఉన్నత పాఠశాలలో కూడా ఉచిత కంప్యూటర్ శిక్షణ మన విద్యార్థులకు అందించబడుతున్నది. ప్రస్తుత విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న 12 మంది విద్యార్థులకు ఐదు సంవత్సరాల ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి అయిన సందర్భంగా పరీక్ష నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్ల రవి శంకర్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పాఠశాలలోనే కంప్యూటర్ టీచర్ రజిని, ఉపాధ్యాయ బృందం బి.శ్రీనివాసాచారి, పి.వెంకటేశ్వర్లు, డి.రజిత, కె.కృష్ణవేణి, కె.రమాదేవి, బి.రాములు, ఎం.సుధారాణి, వి.శ్రీనివాసచారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని మూడో వార్డులోని జ్యోతి నగర్‌లో ఎల్లమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. జ్యోతినగర్ ఎల్లమ్మ గుడి వద్ద ఈ నెల 27న సీతారాముల కళ్యాణానికి మున్సిపాలిటీ తరఫున అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.



# ధాన్యం కొనుగోలు పక్కాగా ఉండాలి

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** రబీ సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెట్, రవాణా, గ్రామీణాభివృద్ధి, కోఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలన్నారు. అన్ని కేంద్రాల్లో ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేంద్రాలకు ఏ రోజు వచ్చే ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు వారి ధాన్యాన్ని ఏ రోజు తీసుకురావాలో వ్యవసాయ అధికారులు తప్పకుండా టోకెన్ ల ద్వారా తెలియజేయాలన్నారు. అలాగే టార్పాలిన్లు, ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్లు, తదితరాలు పరికరాలు అన్నీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన బృందాల చే ఆకస్మిక తనిఖీ లు చేపించి కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో డీఆర్డిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, డీఎం సీఎస్ హతీరాం, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



**దేవరుప్పల, మన చౌరాస్తా :** విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని పెద్దమడ్డూర్ పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## భూ హక్కుల కోసం సీపీఐ గర్జన

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భూ హక్కులు, ఇళ్ల నిర్మాణం వంటి కీలక సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ గట్టిగా గళమెత్తింది. రాష్ట్ర రాజధానిలో నిర్వహించిన "చలో అసెంబ్లీ" మహాధర్నాలో భీమదేవరపల్లి మండలం నుండి సుమారు 20 మంది కార్యకర్తలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తూ భూ పోరాటంలో గుడిసెలు వేసిన ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, అవసరమైతే జైలుకి వెళ్లేందుకు కూడా సిద్ధమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో భూ పోరాటంలో పాల్గొన్న ప్రతి కుటుంబానికి పట్టాలు అందే వరకు, ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యే వరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పన వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, నాయకులు సుంచు కుమారస్వామి, కవంపల్లి కిషన్, సంఖ్యల నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర నాయకుల అరెస్టు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శివరాత్రి ఆయిలమల్లు, జిల్లా అధ్యక్షుడు సంపత్ పిలుపుమేరకు నిర్వహించిన "చలో అసెంబ్లీ" ముట్టడి కార్యక్రమానికి భీమదేవరపల్లి మండలం నుండి బయలుదేరిన వడ్డెర నాయకులను పోలీసులు మార్గమధ్యంలో అదుపులోకి తీసుకున్నారు. మండల ఉపాధ్యక్షుడు సుర రవీందర్ నాయకత్వంలో దున్నపోతుల కొమరన్న, అశోకు, శ్రీను, కుమార్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులను స్టేషన్‌కు తరలించిన ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. అరెస్టు అనంతరం నాయకులు మాట్లాడుతూ, తమను అడ్డుకోవడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే ఇలాంటి చర్యలతో వడ్డెర సమాజం పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. వడ్డెర సామాజిక వర్గానికి న్యాయం జరిగే వరకు ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు. వారు ఉంచిన ప్రధాన డిమాండ్లలో వడ్డెర సమాజ అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించడం, వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చడం, ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయడం ముఖ్యంగా ఉన్నాయి. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. ఇక ప్రతి వడ్డెర యువకుడు, మహిళ ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.





# అమృత్ 2.0 సమీక్షలో ఎంపీ చామల

**జనగామ, మన చౌరాస్తా :** హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టాండింగ్ కమిటీ నిర్వహించిన అమృత్ & అమృత్ 2.0 సమీక్ష సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక పట్టణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆమోదం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ 7,444 కి.మీ నెట్‌వర్క్, అంచనా వ్యయం రూ.17,212 కోట్లు, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ రూ.4,000 కోట్లు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులు ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, పట్టణ అభివృద్ధికి అత్యంత కీలకమని, కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే ఆమోదాలు ఇచ్చి నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు.



# 'తమ్మినేని'ని కలిసిన జనగామ నేతలు

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల అనారోగ్యానికి గురై ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తర్వాత సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రంను ఆ పార్టీ జనగామ జిల్లా నాయకత్వం మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ జనగామ జిల్లా పార్టీ నిర్వహిస్తున్న కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పట్టుదలతో పని చేయాలని సూచించారు. కలిసిన వారిలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, మోకు భవానీ తదితరులు ఉన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** జనగామ బస్సు డిపో నుండి కోడూరు గ్రామానికి బస్సు రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం కోడూరు గ్రామ సర్పంచ్ గోడిశాలలలిత సోమయ్య , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి జనగామ డిపో మేనేజర్ స్వాతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా బస్సు రాకపోకలు బంద్ కావడంతో విద్యార్థులు, కూలీలు, నిత్యం పట్టణానికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నామని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ స్వాతి.. సమస్యను పరిష్కరించి వీలైనంత త్వరగా కోడూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ గౌరిగ భాస్కర్, ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డు సభ్యులు భాష పాక మధు, కౌడ వీరేష్, భాష పాక మణికుమార్, దుబ్బాక అజిత్, చిట్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలీల ట్రాక్ చూసేందుకు వస్తున్నరు..

## ఉస్తాద్ భగస్ సింగ్‌పై హరీష్ శంకర్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. తాజాగా దీని ప్రచారంలో భాగంగా హరీశ్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడుతూ.. సెకండ్ హాఫ్‌లో వచ్చే శ్రీలీల ఎపిసోడ్ మహిళా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోందని తెలిపారు. 'నిజం చెప్పాలంటే.. రెండో భాగంలో శ్రీలీల ట్రాక్ చూడటం కోసమే మహిళలు భారీగా థియేటర్లకు వస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను రెండు గంటల పాటు అభిమానులు వారు కోరుకున్నవిధంగా చూసుకోదగ్గ చిత్రమిది. కుటుంబ ప్రేక్షకులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంది. నేను ఈ చిత్రం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను' అని అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీలో పవన్‌కు జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటించగా.. పార్తీబన్ విలన్ పాత్రలో కనిపించారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**